# మనసున్న మారాజు మా ఎమ్మెల్యే శంకరన్న..

● కులం లేదు...మతం లేదు... వర్గం లేదు... భేదాభిప్రాయం లేదు... సమస్యే ముఖ్యం.. తీర్చడమే లక్ష్యం... అదే శంకరన్న నైజం
● పోరాడే తత్వం... ప్రజలతోనే మమేకమవడం.. ప్రజా సమస్యలను తీర్చడం అదే శంకరన్న ఇజం ● చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులకు నిధులు కేటాయింపజేసినందుకు ప్రత్యేక ధన్యవాదములు ● షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 24:** కులం లేదు, మతం లేదు, వర్గం లేదు, భేదాభిప్రాయాలు అసలే లేవు, సమస్యలే ముఖ్యం, అవి తీర్చడమే మా మనసున్న మారాజు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లక్ష్యం, పోరాడే తత్వం, నిరంతరం ప్రజల్లోనే ఉండడం, ప్రజా సమస్యలు వినడం, ఎలాంటి సమస్య అయినా తీర్చడం అదే శంకరన్న ఇజం అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సమస్య మామూలుది కాదు, తరతరాలుగా నలుగుతున్న సమస్య, ఇప్పటివరకు ఏ నాయకులు తీర్చని సమస్య, పట్టణ ప్రజలతో పాటు, అనుబంధ గ్రామాల ప్రజలు కూడా నిరంతరం ఎదుర్కొంటున్న సమస్య, ఎలక్షన్ స్టంట్ గా ప్రతిపక్షాలు సగం గాలికి వదిలేసిన సమస్య, పట్టణ ప్రజల చిరకాల సమస్య అదే చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి సమస్య. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే సదుద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన నిరుపేదలందరికీ అందజేస్తూ, ప్రజా సమస్యలనే తన సమస్యలుగా భావిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ, అలాంటి సమస్యలలో ఒకటైన చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణ సమస్య కోసం అహర్నిశలు కష్టపడి శ్రమించి నాయకులను ఒప్పించి ఒక నియోజకవర్గ ఎమ్మెల్యేగా తన వంతు బాధ్యత పోషించి, పార్టీలకతీతంగా నాయకులందరినీ కలుపుకుంటూ పోతూ, సమస్యల పరిష్కారంలో షాద్నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మొట్టమొదటి స్థానంలో నిలిపే విధంగా ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చటానిపల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులకై ప్రభుత్వాన్ని ఒప్పించి 184 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం మొత్తం నియోజకవర్గ ప్రజలందరూ హర్షించదగ్గ విషయమని, బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయితే నియోజకవర్గంలోని ఎన్నో గ్రామాల ప్రజలకు పూర్తిగా రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, రవాణా సౌకర్యం



మెరుగుపడ్డప్పుడే గ్రామాలు పట్టణాలుగా ఆధునికరించబడ తాయని, గ్రామాలు గ్రామ ప్రజల అభ్యున్నతి తన ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజలందరి మనసుల్లో ఒక అభిమాన నాయకుడిగా వెలుగొందాడని, ప్రతిపక్షాలు సైతం విమర్శించలేనటువంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు ఎప్పటికప్పుడు అందిస్తూ, నిరంతరం ప్రజల సంక్షేమానికి ఈ పాటుపడుతున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి కొనియాడారు. నిరంతర అభివృద్ధి సాధకుడు, ప్రజల మేలుకోరే సన్నిహితుడు, ప్రజా సమస్యలపై నిరంతరం పాటుపడే గొప్ప శ్రామికుడు, ప్రజలకు సేవ చేయడానికే నాయకుడు...కానీ సంపాదించుకోవడానికి కాదు అనే నినాదాన్ని మనస్ఫూర్తిగా నమ్మి ఆచరించే అతి గొప్ప మనసున్న నాయకుడు మన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అంటూ, చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించినందుకు నియోజకవర్గ ప్రజలందరి తరపున, పట్టణ ప్రజలందరి తరపున కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి సంతోషం వ్యక్తపరుస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తో కూడిన కృతజ్ఞతలు తెలియజేశారు. చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జ్ నిర్మాణ పనుల కొరకై నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి చెంది తిరుపతిరెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా సిఎస్కే విల్లాస్ ప్రధాన కార్యదర్శి బిఎల్బి ప్రసన్న జన్మదిన వేడుకలు

● పూలదండలు శాలువాలతో ఘనంగా సత్కరించిన సీఎస్కే విల్లాస్ నూతన కమిటీ సభ్యులు ● జన్మదిన వేడుకల్లో పాల్గొని సంబరాలు జరిపిన విల్లాస్ యజమానులు



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 24:** నూతనంగా ఎన్నికైన సీఎస్కే విల్లాస్ ప్రధాన కార్యదర్శి బి ఎల్ బి ప్రసన్న కుమార్ జన్మదిన వేడుకలు సీఎస్కే విల్లాస్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సీఎస్కే విల్లాస్ యజమానులతో పాటు నూతనంగా ఎన్నికైన కమిటీ భారీ గజమాలతో ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ ను సన్మానించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రసన్నకుమార్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి నూతన కమిటీ సభ్యులు, విల్లాస్ యజమానులు ప్రసన్నకుమార్కు కేక్ తినిపించి జన్మదిన సంబరాలు ఘనంగా జరిపి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. జన్మదిన సందర్భంగా సీఎస్కే విల్లాస్ ప్రధాన కార్యదర్శి బిఎల్బి ప్రసన్నకుమార్ సంతోషం వ్యక్తపరుస్తూ తన పుట్టినరోజు వేడుకను ఘనంగా జరిపించినందుకు నూతనంగా ఏర్పడిన కమిటీకి బిల్లాస్ యజమానులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అరటి యాదయ్య, నూతన అధ్యక్షుడు బంటారం మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఇంజమూరి గోపాల్, శ్రీకాంత్ రెడ్డి, రమేష్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ పర్వతపురం బిక్షపతి, కోశాధికారి మ్యాన బాలకృష్ణ, కాలనీవాసులు మహేష్ గౌడ్ నాగిళ్ళ కిషోర్ కుమార్, దిడ్డి గోపాల్ నారాయణ, డాక్టర్ శివానంద్, సందీప్, మ్యాన అరుణ, దత్తు, కొరుమోని భాగ్యలక్ష్మి, ప్రశాంత్, గునిశెట్టి రాజా, బండ శ్రీను, అద్దెట్ల రాజు, దన్నాడ శ్రీనివాస్, బండి కిరణ్, బండి పవన్, ఐసిఎస్ కృష్ణ, బెల్లాల శ్రీనివాస్, బెల్లా కంటి శ్రీధర్, ఎన్ పవన్ కుమార్, డాక్టర్ మహేష్, జ్ఞానేశ్వర్, బాల సత్యనారాయణ, రాఘవేందర్ రెడ్డి, కృష్ణ దుర్గారావు,



రవి వర్మ, కే నరేందర్, వినయ్, వేముల సందీప్ గౌడ్, పరంధాములు గౌడ్, మురళీకృష్ణ, సింగారం నరేష్, న్యాయ సలహాదారులు ఇంజమూరి నర్సింలు, జమలాపురం హరికిషన్, హరీష్ కనికే, సలహాదారులు హరి భూషణ్ పటేల్, దాస చంద్రశేఖర్, గంజి మనోహర్, దన్నాడ వెంకటయ్య యాదవ్, నాగిళ్ళ కుమార్, నాగిళ్ల ప్రభాకర్, చందులాల్ రాథోడ్, రెడ్యా నాయక్, బూర వెంకటేశ్వర్లు,, దినేష్, ఉపేందర్ రాయ్, కిషోర్ సాహు, సుభాష్ సింగ్, విస్లావత్ రాజు నాయక్, ఎస్ శ్రీనివాస్, రామ సుబ్బారావు, విజయలక్ష్మి, ఆర్ ఎన్ రాము, గోగు రవీందర్ రెడ్డి, కృష్ణ గౌడ్, అబ్దుల్ జబ్బర్, కాలనీవాసులు పాల్గొన్నారు.



## పెట్రోల్ పోసి స్కూటీకి నిప్పంటించిన దండుగులు

**- నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి**

**తొలి అక్షరం/రామన్నపేట మే 24:** గుర్తు తెలియని దండుగులు రాత్రి సమయంలో స్కూటీ పై పెట్రోల్ పోసి నిప్పంటించి ఘటన నిన్న రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని బాలగొని సాయిదీప్ అనే వ్యక్తి మండల కేంద్రం లోని శివాలయం వెనుక లో నివాసం ఉంటున్నారు. రోజు వారీగా వారి స్కూటీ ని బయట పెట్టి నిద్రించే క్రమంలో ఏదో కాలిన వాసన వస్తుందని లేచి చూడటంతో ఇంటి ముందు పెట్టిన స్కూటీకి కాలుతున్నట్టు కనిపించడంతో మంటలు చల్లార్చి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి, ఘటన ప్రదేశంలో వదిలేసిన పెట్రోల్ బాటిల్ ను స్వాధీనం చేసుకుని, పంచనామా నిర్వహించారు. ఈ విషయంపై ఈ ఘటన కి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు పట్టణ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు

**- మహమ్మద్ ఇబ్రహీం, మైనార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 24:** చటాన్ పల్లి రైల్వే గేటు సమస్యకు ఫుల్ స్టాప్ పెట్టి ఎందుకు నిరంతర ప్రయత్నం చేసి, గెలిచి నప్పటినుండి నియోజకవర్గ మొత్తంలో ఒక కరడు కట్టిన శ్రామికునిగా పనిచేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మైనారిటీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇబ్రహీం అభినందనలు తెలియజేస్తూ పట్టణ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశాడు. చాలా ఏళ్లుగా నియోజకవర్గంలోని చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణం గ్రామీణ ప్రజలను వేధిస్తుంది. షాద్ నగర్ వాసిగా, నాయకునిగా పలుమార్లు ఈ సమస్యను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో ఈ వంతెన నిర్మాణానికి 184 కోట్లు మంజూరు చేయించడం సంతోషకరమైన విషయం. ఎమ్మెల్యే శంకర్ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి రైల్వే ఓఆర్ బ్రిడ్జినీ నిర్మించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పెద్ద ఎత్తున నిధులు సమకూర్చే విధంగా చేయడం చాలా గొప్ప విషయమని ఇబ్రహీం కొనియాడారు. ఎమ్మెల్యే శంకర్ మాటల మనిషి కాదని చేతల మనిషి అని మరోసారి నిరూపించుకున్నారని వందల కోట్ల రూపాయల నిధులను నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కృషి చేసి తీసుకురావడం పట్ల అభినందనలు తెలిపారు.

# మీలాంటి నాయకుని కన్న షాద్ నగర్ గడ్డ చాలా గొప్పది

● ప్రజల సంక్షేమానికై నిరంతరం పాటుపడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు ● నేను కూడా ఒక బీసీ బిడ్డ అయినందుకు గర్విస్తున్నా... ● చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు ● బీసీ సేన షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షురాలు, పద్మశాలి సంఘం మహిళ అధ్యక్షురాలు బాస వరలక్ష్మి

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 24:** కష్టం వచ్చిందని విన్నవిస్తే చాలు, కష్టాన్ని తీర్చే వరకు శ్రమ అనుకోకుండా ముందుండే అతి గొప్ప నాయకుడు, అలాంటి నాయకుడిని కన్న షాద్ నగర్ గడ్డ చాలా గొప్పదంటూ, నేను కూడా మీలాగా ఒక బీసీ బిడ్డ అయినందుకు గర్వపడుతున్నాను అంటూ షాద్ నగర్ నియోజకవర్గ బీసీ సేన అధ్యక్షురాలు, పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి సంతోషం వ్యక్తపరుస్తూ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అభిమానంతో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విద్య వైద్య సామాజిక రంగానికి పెద్ద పీఠ వేస్తూ నిరుపేదలకు వెన్ను దన్నుగా నిలుస్తూ మొత్తం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అందరిలో తాను ఒకడై పయనిస్తూ, ప్రతి ఒక్కరి క్షేమం కోరే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎన్నో ఏళ్లుగా పరిష్కరించబడని చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనుల కొరకై శక్తి వంచన లేకుండా కృషిచేసి ప్రభుత్వాన్ని ఒప్పించి రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులకై ప్రభుత్వం ద్వారా 184 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం అంత ఆషామాషీ విషయం కాదని, నియోజకవర్గ ప్రజలందరూ చాలా గర్వించదగ్గ విషయమని, బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే వందల గ్రామాలకు రవాణా సౌకర్యం బాగుంటుందని, షాద్ నగర్ పట్టణ రవాణా సమస్యలు తీరుతాయని, షాద్ నగర్ పట్టణ ప్రజలతో పాటు బ్రిడ్జి నిర్మాణంతో అనుసంధానమై ఉన్న ఎన్నో గ్రామాల ప్రజలు ఆనందంతో హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారని, పార్టీలకతీతంగా, కుల మతాలకతీతంగా, ప్రజలందరినీ కలుపుకుంటూ పోతూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ, నియోజకవర్గంలో తనదంటూ ఒక ప్రత్యేక ముద్ర వేస్తూ అహర్నిశలు నియోజకవర్గ ప్రజల కోసం శ్రమిస్తున్న గొప్ప మనసున్న నాయకుడు మన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అని వరలక్ష్మి కొనియాడారు. చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణం కొరకై 184 కోట్ల రూపాయలను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించినందుకు, ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ ఒక పెద్ద సమస్యను పరిష్కరించబోతున్నందుకు నియోజకవర్గ బీసీ సేన అధ్యక్షురాలు భాస వరలక్ష్మి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



